# మహిళల హజ్

﴿ دليل الحاج – ٦ : حج المرآة ﴾

[ తెలుగు – Telugu – تلغو ]

dalil-alhaj.com


**అనువాదం :** ముహమ్మద్ కరీముల్లాహ్

**పునర్విమర్శ :** షేఖ్ నజీర్ అహ్మద్



islamhouse.com

2010 - 1431

# ﴿ دليل الحاج – ٦ : حج المرآة ﴾

« باللغة التلغو »

dalil-alhaj.com

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نزير أحمد

islamhouse.com

20010- 1431

# హజ్ గైడు – 6. మహిళల హజ్

### బహిష్టు మరియు పురుటి  స్థితిలోని మహిళల హజ్ యాత్ర

1. ఇహ్రాం స్థితిలో ఉన్నప్పుడు, ఎవరైనా మహిళకు బహిష్టు మొదలైనా లేదా పురుడు పోసుకున్నా, కాబాగృహపు తవాఫ్ (ప్రదక్షిణ) మరియు సయీ నడక తప్ప మిగిలిన హజ్ ఆచరణలన్నింటిలోనూ పాల్గొనటానికి ఆవిడకు అనుమతి ఉన్నది. ఆవిడ తవాఫె ఖుదూమ్ (ఆరంభపు తవాఫ్) చేయవలసిన అవసరం లేదు. అయితే ఆవిడ అరఫాత్ మైదానంలో నిలబడవలెను. తను పరిశుద్ధ స్థితికి చేరుకునే వరకు నిరీక్షించి, గుసుల్ (స్నానం) చేసి, ఆ తరువాత ఆవిడ తవాఫె ఇఫాద మరియు తవాఫె అల్ విదా చేయవలెను మరియు ఇఫ్రాద్ పద్ధతిలో హజ్ చేస్తున్నట్లయితే, ఆవిడ హజ్ యొక్క సయీ  పూర్తి చేయవలెను. ఒకవేళ ఆవిడ తమత్తు లేదా ఖిరాన్ పద్ధతిలో హజ్ సంకల్పం చేసుకుని, ఆ తరువాత ఇఫ్రాద్ పద్ధతికి మార్చుకుని, దాని ఆచరణలు చేస్తూ, అరఫాత్ లో నిలబడే దినం కంటే ముందు పరిశుద్ధమవకపోతే, తవాఫ్ మరియు సయీ నుండి ఆవిడకు మినహాయింపు ఉన్నది. కానీ ఒకవేళ ఆవిడ అరఫాత్ లో నిలబడే దినం కంటే ముందు పరిశుద్ధమైపోతే, ఆవిడ తను సంకల్పం చేసుకున్న తమత్తు లేదా ఖిరాన్ ఆచరణలు పూర్తిచేయవలసి ఉన్నది.
2. ఒకవేళ పరిశుద్ధ స్థితిలో అరఫాత్ లో నిలబడితే, బహిష్టు రాకముందే ఆవిడ తప్పని సరిగా తవాఫె ఇఫాద పూర్తి చేయవలసి ఉన్నది.
3. ఒకవేళ తవాఫె విఫాద పూర్తి చేసిన తరువాత బహిష్టు ప్రారంభమైతే, పరిశుద్ధమవక ముందే మక్కా విడిచి పెట్టవలసి వస్తే, ఆవిడ తవాఫె అల్ విదా చేయనక్కరలేదు.

### హజ్ ఆచరణలలో మహిళలకు చెందిన ప్రత్యేక విషయాలు

మహిళలకు ప్రత్యేకించబడిన విషయాలు దాదాపు 12 ఉన్నాయి.:

1. ఇహ్రాం స్థితిలో కుట్టబడిన దుస్తులు ధరించటానికి ఆవిడకు అనుమతి ఉన్నది. అయితే అవి సాఫ్రాన్ లేదా సాఫ్లవర్ తో అద్దకం చేయబడకుండా ఉండాలి.
2. కఫ్ అనబడే ఒకరకమైన చెప్పులు మరియు చేతి గ్లౌసులు తొడగటానికి ఆవిడకు హనఫీ విధానం అనుమతిస్తున్నది. అయితే మిగిలిన మూడు విధానాలు చేతి గ్లౌసులు ధరించటాన్ని నిషేధిస్తున్నాయి.
3. ఆవిడ తన తలను కప్పుకోవలెను.
4. తల్బియా పలికేటప్పుడు ఆవిడ తన శబ్దాన్ని పెంచనక్కరలేదు.

5. తవాఫ్ చేస్తున్నప్పుడు ఆవిడ రమల్ చేయనక్కరలేదు.
6. ఇదిబా రూపంలో ఆవిడ ఇహ్రాం దుస్తులు ధరించనవసరం లేదు. సయీ నడకలో రెండు ఆకుపచ్చ లైట్ల మధ్య ఆవిడ వడివడిగా పరుగులాంటి నడకలో నడవనవసరం లేదు.
7. తన తల వెంట్రుకలను ఆవిడ గొరిగించుకోనవసరం లేదు, కానీ వేలు మొనంత కత్తిరించుకోవలెను.
8. పురుషుల గుంపు మధ్య ఆవిడ కాబాగృహపు హజ్రె అస్వద్ అనే నల్లరాయిని ముట్టుకోనవసరం లేదు. కేవలం దాని వైపు చేత్తో సైగ చేస్తే చాలు.
9. ఒకవేళ బహిష్టులో ఉంటే, తవాఫె అల్ విదా చేయకుండానే మక్కా వదిలినందుకు బదులుగా ఆవిడ పరిహారం చెల్లించనవసరం లేదు.
10. బహిష్టు లేదు పురుటి స్థితిలో ఉన్నప్పుడు, మీనాలో గడిపే మూడు రోజులలో తవాఫె జియారహ్ ఆలస్యం చేసినందుకు లేదా వదలివేసినందుకు ఆవిడ పరిహారం చెల్లించనవసరం లేదు.
11. బాగా రద్దీగా ఉన్నప్పుడు, గుంపు మధ్యలో కాకుండా, అంచులలో తవాఫ్ చేయవలెను.
12. జబలె రహ్మాహ్ వద్ద నిలబడకూడదు. పురుషుల గుంపులో మరీ రద్దీగా ఉండే ఈ రెండు చోట్లలో ఆవిడ ఇబ్బంది పాలుగాకుండా ఉండవలెనని ఈ వెసులుబాటు ఇవ్వబడినది.